"నేనే.... నేనే చెబుతాను. నిజం చెప్పేస్తాను. యిప్పుడే.... అవునిప్పుడే చెప్పేస్తాను. నాలోని యీ పొగమంచు పొరనుంచీ శాశ్వత విముక్తి కోసం"

పొగమంచు !

ఆకసం నిండా పొగమంచు.

సముద్రాన్ని, నేలనీ ఆకసంతో కలిపేస్తూ-

నన్ను నలిపేసూ-

కిటికీలోంచి యింటినిండా నిండిపోవాలని ప్రయత్నిస్తూ పొగమంచు.

గుండెనిండా నిండిపోయి మనసుని మంచుముద్దలా మార్చేస్తూ.

ఊపిరి సలపనివ్వకుండా, ఊహలు కదలనివ్వకుండా పట్టి బంధించేసూ-

వెళ్ళి కిటికీ ముయ్యాలనివున్నా కదలలేని అశక్తత

విజాన్ని వెలిగించి ఎదలోని పొగమంచుని పారదోలలేని అశక్తత

చిన్ని కిటికీలోంచి పొగమంచునే చూస్తోంది —

నా మనసులోని పొగమంచుని చూడలేదు మరి !

గదింకా చిరు చీకటిగానే వుంది.

మరి నా హృదిలోని చీకటి ?

కిటికీలోంచి చూపు మరల్చి నా వేపు తల తిప్పింది —

చిన్ని కళ్ళు ఎర్రగా, కళ్ళలో నీటిపొర సన్నగా.

ఆ సన్నని నీటిపొర అలా గ్యాపకాల తడి వంతెనలా సాగి మూడు నెలల కిందకి జారింది.

* * *

ఆ తుపాను సాయంత్రం —

గాలి ఉప్పు చేపల వాసన్ని తోడు వేసుకుని తలుపుల మీద పడింది.

తుపాను పట్టిన్నాటి నుంచీ జాలరి పేటలో సందడే లెదు. నన్ను కలవడానికి ఎవరూ రాలేదు.

ఒంటరిగా జిన్ని మరీ ఒంటరిగా [illegible]ను. దాదాపు పదేళ్ళ ఒంటరితనం విశ్వరూపం దాల్చి విజృంభించింది.

వరండాలో లైటు వేసి తలుపు వేసుకో బోయేంతలో,

ఎవరో వెక్కుతోన్న శబ్దం !

చూస్తే.

ఏడి ఏడ్చి ఎర్రగామండుతోన్న కళ్లు.

ఆ మంటల్ని ఆర్పే వ్యర్థ ప్రయత్నం చేస్తోన్న కన్నీళ్ళు.

తుపాను వర్షానికి తడిసిన నల్లని చింకి గౌనులాంటి ఆచ్ఛాదనా.

తలమీది వర్షపు బొట్లని ముఖంమీదికి సరఫరా చేస్తోన్న పాయలు పాయలుగా జుట్టూ గల ఎనిమిదేళ్ళ ఆడపిల్ల !

దారి తప్పిన జాలర్లకి వొడ్డుని చూపే చిన్ని దేవత తుపాను బీభత్సానికి బెగిలి అలా నా యింటి వరండాలో తల దాచుకున్నట్టు.

నా మనసులో యెక్కడో ఓ మెరుపు.

లోపలికి రమ్మన్నాను. ముందు మొరాయించినా చలికి లొంగి నాతోపాటు నడిచింది. ఆరిపోయిన లాంతర్ని ఓ మూల దించి నా బలవంతంమీద తల తుడుచుకుని తడిగౌను విడిచేసి నా లుంగీ చుట్టుకుంది చీరలా. రూమ్ హీటర్ ఆన్ చేస్తే యెదురుగా రెక్కలు తడిసిన పక్షిలా కూచుని చలి కాచుకుంటూ మధ్య మధ్య తుండుతో కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది.

"అయ్యకి నిన్న సల్దికుండలూ, కుల దేవతలూ కల్లోకొచ్చినారట ! తెల్లారెచ్చి లెగిసి నర్సింలుగాడితో కలిసి గంగమీదకి ఏటకెల్లిపోనాడు రొయ్యలు పడతాయట అలాక్కలొస్తే- వొచ్చే డబ్బుల్తో నాకు గౌన్లూ, పుస్తకాలూ కొని యిస్కూలు సదివిస్తాననాడు. అయ్యింకా రానేదు. సీకటైపోయిందని దీపం తెస్తే సినుకులు పడి ఆరిపోనాది."

గుండె గుభేల్మంది. ఉదయం తుపాను ఉధృతంగానే వుంది. ఆ పరిస్థితుల్లో సముద్రం మీదికి వేట కెళ్ళడం ఎంత మూర్ఖత్వం !

ఫ్లాస్కులోని కాఫీ, బ్రెడ్ ముక్కలూ అందించేను. కాస్త తటపటాయించి తీసుకుంది – బాగా ఆకలిగా వున్నట్టుంది.

"నీ పేరేంటి పాపా ?"

"చిన్ని !"

"అయితే అయ్య సముద్రం మీదికెళ్తే అయ్యకోసం నువ్వే రావాలా ? ఇంట్లో యింకెవరూ లేరూ ?"

తల అడ్డుగా వూపింది బ్రెడ్ముక్క గబగా తింటూ—

"నేరు ! నా సిన్నప్పుడు ఎల్లువొస్తే అమ్మ, అన్న, తమ్ముడూ, ఒక సెల్లీ అందరూ కొట్టుకెల్లిపోనారు. గంగ ఒట్టుకెల్లిపోనాదట- అయ్య సెప్పేడు. అయ్యా సేపలెచ్చిన్రోజు నానె బజార్లొ బేరం సేస్తాను" అంది కళ్ళు తిప్పుతూ.


మనసులో మరో మెరుపు !

అందులో మసకగా నా భార్య వాణి రూపం !

కళ్ళు చక్రాల్లా తిప్పుతూ వీణ మీటినట్టు మాటాడే డాక్టర్ వాణి ప్రతిరూపం !

పునర్జన్మని నేను నమ్మను. నమ్మి వుంటే పది సంవత్సరాల క్రితం మొదటి కాన్పులో చివరిచూపులు మిగిల్చిన నా ప్రాణం, వాణి మళ్ళా యిలా చిన్నిలా.... పునర్జన్మ కాకపోయినా బెస్త పిల్లయినా చిన్నిలో ఎన్ని పోలికలు !

నలభై అయిదేళ్ళొచ్చినా ఒంటరితనపు సాలెగూడులో ఈగలా నేను మరి ఈ పావ-యింత పసితనంలో.... వొళ్ళు జలదరించింది. చంటిపిల్ల నొంటరిగా వదిలేసి మూఢ నమ్మకంతో తుపాను సము



# పొగమంచు

సింహ్రోటు దేశిరాజు

యంలో సముద్రం మీదికెళ్ళిన తండ్రి పూర్తిగా తుపాను వెలిసేగానీ తన అయిపూ అజా తెలుసుకోవడం కష్టం బాధ్యతలేని మనిషి!

"డాక్టరు బాబూ."

చిన్నికి నేను తెలుసా!

"కసిన్ని నీళ్లిత్తారా? యియి కడిగేత్తాను" తృప్తీ కృతజ్ఞతా నిండి వుండా స్వరంలో.

"అలా వుండనియ్. రేపు పనిమనిషి తీసుంది. నువు చెయ్యి కడుక్కో అక్కడ

పేటూ కప్పులూ తీసికెళ్ళి కిచెన్‌లో పెట్టి వచ్చింది.

రాగానే అంది—

"డాక్టరు బాబూ, అయ్యని.... అయ్యనెతుకుదాం వొస్తారా? మీరొస్తే బయ్యం వెయ్యదు. డ్రోల తోడుంటే బయం వెయ్యదట నర్శింలు సెప్పేడు. అయ్యొచ్చీగానే మరొచ్చీదురు" అని.

'నర్శింలూ నేడు అయ్యనెతకడానికి. ఆడుంటే యిద్దరం బీదంట ఎతుకుదుం. ఆడూ అయ్యతో ఎల్లిపోనాడు' స్వగతంలా అంది

"చూడు చిన్నీ. యిప్పుడెక్కడని వెదుకుతాం, వర్షంకూడా పడుతోంది. ఉదయాన్నే లేచి యిద్దరం వెళ్దాం. మీ అయ్య తప్పకుండా కనిపిస్తాడు. రాత్రికిక్కడే విశ్రాంతిని పడుకో. పొద్దున్నే వెళదాం—ఏం?"

అసంతృప్తిగా ఏదో గొణిగింది. అసహనంగా అటూ, ఇటూ కదిలి లాంతరోసారి పైకెత్తిచూసి మళ్ళా దించింది

"అయ్యొచ్చేస్తాడు.. ఎల్దాం.... ఎల్లాలి అయ్యొచ్చేస్తాడు"

ఆ అసంతృప్తి భరించలేను. పైగా మరో రెండు ప్రాణాలు ఆపదలోవున్నాయి. ముందు రేపెళ్దాం అన్నందుకు సిగ్గేసింది

వాణి రెయిన్‌కోటు చిన్నికి తొడిగేను టార్చ్. గొడుగులు తీసుకు బయల్దేరాం

కటిక చీకటి బిడ్డని పోగొట్టుకున్న కన్నతల్లి కడుపు శోకంలా వుంది కడలి. రివ్వున తుపానుగాలి హోరు భయంకరంగా వుంది వాతావరణం. చిన్ని చాలా జాగ్రత్తగా, అలవాటుగా వెదుకుతోంది.

కనుచూపుమేర స్మశానంలా వుంది. అస్తవ్యస్తంగా పడివున్న బెస్తపడవలో

తీరమంతా ఓ గంటసేపు వెదికి ఫలితం శూన్యమై వెనక్కి మళ్ళాం రాత్రి తొమ్మిదవడానికింకా రెండు నిముషాలే వుంది. నిస్పృహతో చిన్ని నన్ననుసరించింది నిశ్శబ్దంగా

తర్వాత భోజనాలదగ్గరా ముభావంగా వుంది. ఏం తిన్నదో ఏం లేదో!

ఉదయాన్నిలేవగానే వెదుకుదామనే దిగులొద్దనీ చెప్పేను.

ఎంత చెప్పినా మంచమ్మీద పడుకోకుండా కింగపక్క పరుచుకుని దుప్పటి కప్పుకు పడుకుంది అనాథంగా.

నిద్ర కరువైంది నాకు.

ఇలా వెళ్ళిన యెంతమంది ప్రాణాల్తో తిరిగొచ్చేరు? కొన ప్రాణాల్తొ వచ్చిన

ఎంతమందిని తిరిగి మనుషుల్ని చేయగలిగేను- నా వైద్యంతో? అలా వెళ్ళొద్దని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నాను?

తుపాను.... తుపాను చిన్ని తండ్రిని కబళించేస్తే.... కబళించేస్తే చిన్నారి ఈ చిన్ని వొంటరిగా చేపల బజార్లో— మునుపు చేపలమ్మినచోటే అడుక్కుంటుందా? ఛ.... జరగదలా జరగదు. జరగనివ్వను. ఇక్కడే నాతోపాటు నా సంరక్షణలో. అవును వాణికి ప్రతిరూపంగా.... వూఁ వాణికి ప్రతిరూపంగా నాకు తోడుగా వుంటుంది. అవును. అలాగే జరుగుతుంది.... అలాగే.

చిన్ని ఎందుకంత దగ్గరగా వస్తోంది నాకు? ఆమెలో ప్రత్యేకతేఁవిటి? కేవలం కాస్త వాణి పోలికలున్నాయనా? కాదే.... మరి- నా ఒంటరితనమా? చిన్ని నా మనసుకి బాగా దగ్గరకి వస్తుందన్న నమ్మకమా? లేక- స్వార్ధమా?.... స్వార్ధమా?.... స్వార్థం!

తిరిగొస్తే- చిన్నితండ్రి తిరిగొచ్చేస్తే రాదేమో....రాడు... యిలా వెళ్ళినవాళ్ళు ఎవరూ తిరిగిరాలేదు.... లేదు....లేదు.... లే.... దు ... లే.... దబదబా ఎవరో తలుపులు బాదుతోంటే తెలివొచ్చింది.

గడియారం ఆరూ పది చూపిస్తోంది.

శబ్దానికి చిన్ని ఒక్కవుదుటున లేచింది. పరుగెత్తుకెళ్ళి తనే తలుపు తీసింది.

"అయ్యా!"

"నా తల్లే. సిన్నీ! ఒచ్చీసానే.... ఒచ్చీసేనమ్మా - ఇదుగో యీడూ. నర్శింలూ ఒచ్చీసేడు - రాతిరంతా యిక్కడున్నావా తల్లీ! డాట్రుబాఁవింట్లోనా! డాట్రుబాఁవు దేముడు తల్లీ. నిన్ను కాపాడ్నారు. గంగమ్మ తల్లి మమ్మల్ని కాసింది. దండాలు డాట్రు బాఁవూ!"

చేతులు జోడించేను. తెలిసిన మొహఁవే! ఆదెయ్య- అందరూ ఆదులు గాడంటారు. ఇంతకుముందు రెండు మూడు సార్లొచ్చేడు వైద్యం కోసం. తుపాను రోజు వేట కెళ్ళినందుకు బాగా చీవాట్లేశాను.

ఈలోగా చిన్ని బట్టలు మార్చుకుని వచ్చింది చేతిలో నా లుంగీ, లాంతరూ వున్నాయి.

"ఎల్లొత్తానండి డాట్రు బాఁవూ! అయ్యొచ్చీసినాడు, అయ్యొచ్చీసినాడు. మీ బట్ట గుంజి తెచ్చేత్తాను. దండాలు బాఁవూ!" చిన్ని కళ్ళలో కోటి కాంతులు! ఆమె తేనెరంగు కళ్ళు హుషారుగా చిన్ని చేపల్లా కదిలేయి.

"ఎల్లొస్తాను బాఁవూ. డాట్రు బావూ" చేతులు జోడించేడు ఆదెయ్య.

ఎక్కడ వదిలేసి పోతాడో అన్నంత ఆత్రంగా తండ్రిచేయి పట్టుకుని ముందుకి నడిచింది చిన్ని. ఆ ముగ్గురూ నా చూపు దాటి పోయేంత వరకూ అక్కడే గుమ్మంలో నిల్చుండిపోయేను. నా గుండె నిండా పొగమంచు పేరుకుపోయింది మళ్ళా.

ఎలాగో కాలకృత్యాలు తీరేయి.

సమయం గడవడం మహాభారంగా వుంది. ఒకరిద్దరు పేషెంట్లొస్తే చూసి పంపించేశాను. రోజంతా మసగ్గా వుంది. దాంతో ఈదురు గాలొకటి.

మనసు ఖాళీసీసాలా గుల్లగా, ఎలాగో వుంది.

ఎందుకలా? చిన్ని నాకేమౌతుంది? తన తండ్రితో వెళితే నాకేం?

కానీ, చిన్ని తోడుగా వున్నప్పటి వుత్సాహం యిప్పుడేది?

భోజనం సయించలేదు మధ్యాహ్నం.

ఎలాగో.... అలాగే- ఖాళీ సీసాలా.... ఖాళీ సీసాలా అలాగే....చిన్ని వచ్చేవరకూ అలాగే....

సాయంత్రం నాలుగ్గంటలకొచ్చింది చిన్ని వుతికిన లుంగీ పట్టుకుని. ఎంతో వుత్సాహంగా కనిపించింది మనిషి జలుబు చేసిన ఛాయలే లేవు. కొత్త నీలంరంగు పువ్వుల పరికిణీమీద మబ్బురంగు జాకెట్టు తొడుక్కుంది. ఎంతో సంబరంగా వుంది.

కారణమడిగితే —

"అయ్యొచ్చీసినాడు కదా డాట్రు బాఁవూ! మీరు సూసేరు కదా అయ్యని. రొయ్యలు పడ్డాయి - రొయ్యలు! బోల్డు డబ్బులొచ్చినాయట. నాకీ బట్టలూ, పలకా, పుస్తకాలూ, బిళ్లలూ ఎన్నిట్నో కొన్నాడు — మా అయ్య సానామంచోడు డాట్రుబాఁవూ! అయ్యకి నా సొప్ప ఎవరూ నేరు కదా, అందుకేనట నానంటే అంత అపిమానం - నర్శింలు సెప్పేడు"

కాస్సేపాగి వూపిరితీసుకుని "అయ్య మంచోడు కదూ. బాఁవూ?" రెట్టించింది.

"అవును - అ.... వు.... ను" నా గొంతు కొత్తగా వినిపించింది నాకు. ఆదెయ్యంటే.... ఆదెయ్యంటే నాకు అసూయా?.... కాదు.... కాదు.... కాదు! గట్టిగా అరవలేకపోయాను.

చిన్నికి కొత్త బట్టలు కొనాలన్న ఆలోచన చిన్నిని చూసిన మరుక్షణమే కలిగింది. కానీ ఆదెయ్య ద్వారా అది జరిగితే నాలో అసూయ రేగిందా? లేదు. లేదు. లే....దు. ఈసారి నెమ్మదిగా మూలుగు.

"సిన్నీ యిక్కడుండిపోనావా యింకా.


**పవిత్ర రుద్రాక్ష**

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపు పచ్చ మరియు గులాబిరంగులజపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము. అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
**(A. J.) SONEPAT-131001.**

**"జ్యోతిచిత్ర"**
**చదివి ఆనందించండి!**

# కాయకల్ప చికిత్స

ఈ చికిత్సవలన 3 లేక 4 మాసములలో జుట్టు రాలిపోవుట ఆగిపోయి, దట్టముగా వెంట్రుకలు పెరుగును. అకాలములో నెరసినవెంట్రుకలు నల్లబడును. చత్వారం తొలగిపోయి కండ్లజోడుతో నిమిత్తములేకుండామంచి చూపు వచ్చును. కదలిపోయిన పండ్లు మరల బిగిసిపోవును. తల్లి గర్భమునుండి జన్మించినప్పుడు దేహమునకు ఏ రంగు వున్నదో మరల ఆ రంగువచ్చి సౌందర్యము అభివృద్ధియగును.

వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు రూ. 4-00లు యం.ఓ. పంపవలయును.

మేనేజరు
**శ్రీ యోగాశ్రమ్,**
**పెదవాల్తేరు,**
**విశాఖపట్టణము-17.**

బజారెల్దావన్నావు మర్చిపోనావేటి? ఇప్పుడింకా బయలెల్లిపోపోతే రాతిర్రై పోద్దివచ్చేసరికి. పద బేగి తెములు" గబగబా వచ్చిన ఆదెయ్య గుమ్మం అవతలనుంచే అంత తొందరగానూ చిన్నిని తొందర పెడుతున్నాడు.

"దండాలు డాక్టరు బాఁవూ! మంచి రొయ్యలు పడినాయి. రాత్రికి ఏపుడు సేయిస్తే మా బాగుంటాయి. యిదుగోండి" బుట్టతో రొయ్యలు వరండాలో పెట్టేడు.

"వొద్దు! నేనీవేళ తినను" కరుకుగా వుంది నా కంఠం

"అదేటి బాఁవూ, అలాగంతారు.... రొయ్యలు...."

"చెప్పేనుకదా తీసికెళ్ళు" ఆదెయ్య మాటల్ని పెదాలమీదే తుంచేసింది నా కరుకుతనం.

ఏవనుకున్నాడో ఆశ్చర్యంగా చూస్తూ మళ్ళీ మాట్లాడకుండా రొయ్యల బుట్టనీ, చిన్నినీ చేరోచేత్తో పట్టుకుని నెమ్మదిగా కదిలిపోయేడు.

చిన్ని.... ఆదెయ్య.... అసూయ.... డాక్టరుబాఁవుకి అసూయ... మచ్చరం.... డబ్బులు పుచ్చుకోకండా పేదోల్లకి వొయిద్యం చేసే డాక్టరుబాఁవుకి మచ్చరం... హహ్హహ్హ ఈర్ష్య.... డాక్టరుబాఁవు.... డాక్టర్ బాబు.. గాలి....గాలి....యీదురు గాలి....

మళ్ళా మూడ్రోజుల తర్వాత వచ్చింది చిన్ని. ఆ మూడ్రోజులూ ఒక సీరియస్ పేషెంట్‌తో సరిపోయింది. మనిషి దక్కేడు. కష్టం, సంతృప్తీ, దక్కేయి.

స్కూల్లో చేరిందట. పుస్తకం తీసుకొచ్చి గొప్పగా చదివి వినిపించింది. పేర్లవరకూ తను ముందే చదువుకుందిట. మిగతావి కొన్ని అడిగి తెలుసుకుంది. చదువు చెబుతానంటే మళ్ళా మళ్ళా వస్తానంది.


చిన్ని వస్తోంది. వెళుతోంది. అప్పుడప్పుడూ ఆదెయ్యా వస్తున్నాడు. చేపలు మాత్రం మళ్ళా తీసుకురాలేదు. చిన్నికి నేను కొత్త బట్టలూ కొన్లేదు. ఇప్పుడు - నీ పేరేంటి అంటే "సిన్ని" అనడమ్మానేసి "చిన్ని" అంటోంది చిన్ని.

పది రోజుల క్రితం వుదయాన్నే వచ్చిన చిన్ని మళ్లా ఈ రోజు వరకూ పేటకి వెళ్ళలేదు.

ఆ రోజు—

నర్శింలు, ఆదెయ్య మామూలుగా పేటకెళ్ళేరు.

సాయంత్రం నన్ను తనతో సముద్రపొడ్డుకి రమ్మంది చిన్ని. చిన్ని నాకు యింత దగ్గరగా వచ్చినా ఎందుకో ఆదెయ్యతో (తండ్రయినా) అంత



ప్రశాంతంగా వుండడం...... ఎలాగో వుంటోంది. తప్పని సరై చిన్నితో నడిచేను.

హాయిగా. ఆహ్లాదంగా వుంది వాతావరణం. కొత్త పెళ్ళికూతుర్లా కులుకుతోంది సాగరం. వాణి నుదుటి సిందూరంలా దూరంగా సంధ్యా వాడిలో సూరీడు.

రాత్రి ఎనిమిదింటివరకూ తీరం వెంట తిరిగేం నర్సింలకానీ, ఆదెయ్యకానీ తిరిగి రాలేదు. ఇంకో రేవులోకి వెళ్ళేరేమో అనుకుని ఇంటికి చేరేం వంటమనిషి రాలేదు. రేవులో కొన్న రొయ్యలు వేయించడంలో సాయం చేసింది చిన్ని. కాని మళ్ళా ముభావంగానే వుంది రాత్రంతా.

మర్నాడు ఆదెయ్య రాలేదు చిన్నిని తీసికెళ్ళడానికి.

చిన్ని నా బలవంతంమీద అయిష్టంగా స్కూలుకెళ్ళింతర్వాత-

రొప్పుకుంటూ నర్సింలొచ్చేడు.

“డాక్టరు బావూ! అల్లు. ఆ మోటరు పడవలోల్లు ... నిన్నరాత్రి ఏటసూసుకుని తిరిగొస్తంటే మా పడవని గుద్దీసేరు ఆల బోటుతో.... రోజూ మాకు రొయ్యలు పడతన్నాయని కడుపుడుకు అల్లకి. మా పడవ గుండె పోయినాది....ఎంత ఎదికినా ఆదిగాడ్ని పట్టుకోనేకపోనాను.... రాతిరంతా యీదుకుని కోడికూప్పొకి పేటలో పడాను. ఆదిగాడు యింకా పేట సేరనే దట.... ఆడు గజీతగాడు. వొడ్డుకి యీమంటే అద్దరే త్తిరికే యిల్లు సేరుకుని వోడు.... నాకు బయంవేస్తుంది డాక్టరు బావూ- ఆడు.... ఆడేవైపోనాడో....” చెప్పుతున్నాడు వాడి శరీరం వొణుకుతోంది. అంతలో గ్యాపకవొచ్చినట్టు గభాల్న"—

“సిన్ని- సిన్నేదీ? బావూ సిన్నేదీ” అనడిగేడు.

ఏంవిటీ....ఆదెయ్య....ఆదెయ్య.... పడవ....ముక్కలు....ఈత....గజీతగాడు....రాలేదు....రాలే దింటికి రాలేదు.... ఏమయ్యేడు?....చచ్చిపోయేతా?.... చచ్చి.

ఎలాగో నా గొంతు పెగిలింది.

“వద్దు నర్సింలూ; వొద్దు. చిన్నితో ఈ విషయం చెప్పొద్దు. పోలీస్‌రిపోర్టిద్దాం రెండ్రోజులు చూద్దాం. అలా అటు యింకేదైనా బోటు దొరికి కాకినాడ వెళ్ళిపోయుండొచ్చుకదా! చూద్దాం.... మరో నాల్రోజులు గుదాం.... ప్రయత్నిద్దాం.... ప్రయత్నిద్దాం నువ్వు చిన్నికి ఈ విషయం చెప్పొద్దు ఆదెయ్యొస్తాడనీ. ఎక్కడికో వెళ్ళాడనీ చెప్పెయ్.... ఇలా చెప్పొద్దు .... చెప్పొద్దు” నా నాలుక తన కిష్టం వచ్చినట్టు తిరుగుతోంది.

నా మనసులో ఏదో స్వరం 'అసూయ అసూయ ... ఆదెయ్యంటే డాక్టరుబావుకి అసూయ.... మత్సరం, ఈర్ష్య, అసూయ అసూ...హ... య!”

“అలాగే బావూ. సిన్నికి సెప్పను— అలాగే తమరే ఏదో వొంటి సెప్పండి. నాను సంగంతో సెబుతాను. సెప్పి ఆ మోటారోల్ల పని పడతాను. ఆల్ల రకతం కల్లసూత్తాను. నిజం డాక్టరు బావూ. ఆది గాడిమీదొట్టు. ఆల్ల రకతం సూత్తాను” నర్సింలు ఆవేశాన్ని వారించేస్థితిలో లేను.

* * *

ఆదెయ్య యింకా రాలేదు నా శక్త్యాను సారం ప్రయత్నించేను వెదికేను పలుకుబడి అంతా వుపయోగించేను. కానీ ఆదెయ్య రాలేదు. కాదు-మరిక రాదు.

ఇప్పుడు.

చిన్ని నేను కొన్న కొత్తబట్టలే కట్టుకుంది.

రోజులో యిరవై నాలుగ్గంటలూ నాతోనే వుంటోంది నీడలా.

అన్ని పనుల్లోనూ సాయంచేస్తోంది తోడుగా.

చదువుకుంటోంది నా దగ్గరే!

కానీ—

ఆ చిన్ని మనసులో మునుపటి తుళ్ళింతలేదు ఆ వుత్సాహం. కళ్ళల్లో ఆ మెరుపూ లేవు

అదో. కిటికీనుంచి యిటుతిరిగి అలాగే నా వేపు చూస్తోంది. ఆ కళ్ళలో అదే నీటి పొర - ఎరుపు జీర!

అడిగి అడిగి విసిగిపోయింది “డాక్టరు బావూ. అయ్యేరాడా?.... అయ్యారాడా డాక్టరుబావూ!' అని. ఇక అడగదు!

కానీ—

నేనే.... నేనే చెబుతాను.... నిజం చెప్పేస్తాను.... యిప్పుడే.... అవు— నిప్పుడే చెబుతాను—

చిన్ని కళ్ళలోని ఆ నీటిపొర వుప్పెనై పొంగి పొర్లింతర్వాత ప్రశాంతంగా మారే ఆ మార్పుకోసం:

నాలోని ఈ పొగమంచు పొరనుంచి శాశ్వత విముక్తి కోసం!

## నీతి కథ

'పెందలకడ లేచిన పిట్టకే
పురుగు ఫలహార' మని విని
అలారం పెట్టుకుని లేచి
పొలాలెమ్మట పడింది మన పిట్ట.
వెదకి వెదకి వేసారినా
తుదకింత పురుగైన దొరకలేదు!
పిట సామెత లెరిగిన పురుగు
పట్టెమంచంపై ముసుగు తన్ని
పొద్దెక్కేవరకు నిద్దరోయింది.
బుద్ధిలేని పిట్టనించి తప్పించుకుంది.

— ఇస్మాయిల్

నీతి : పెందలకడ నిద్ర లేవకుము.
నీ నీతులు పరులకు తెలియనీకుము.

